రాగం : తాళం : గానం :
రచన : ద్విభాష్యం శ్రీలక్ష్మీవందనం సంగీతం : కె. రామాచారి

# 99. సిరిపాపిట

ప ॥ సిరిపాపిట బొట్టు మా గోదావరి
శ్రీ హరి జవరాలి సొత్తు గోదావరి ॥ సిరిపాపిట ॥

చ ॥ 1 వరిపైరుల యదలో వరాల పంట పండించి
పాపికొండలలోని పాపమెల్ల కరిగించి
పసిపాపల నవ్వులా పసిడికాంతులందించి
భరతావని నలరించి బంగరు తల్లిగ వెలసిన ॥ సిరిపాపిట ॥

చ ॥ 2 జనులందరి దరిచేరి దాహార్తిని తీర్చి
సిరులను ఇంటింట పంచి సిరివెన్నెలగా మార్చి
జావళీల పదము కూర్చి సుస్వర జతులను పేర్చి
మృదుమంజుల తరగతులకుమాధురిలాలన కూర్చిన ॥ సిరిపాపిట ॥